రంజాన్ వేళలు

సోమవారం	మంగళవారం
ఇఫ్తార్	సహర్
సా.6.28	ఉ.5.10

ఎవరైతే అల్లాహ్‌కు విధేయతను పాటించడంలో తన మనో కాంక్షలతో పోరాడుతాడో అతడే నిజమైన ముజాహిద్ (యోధుడు)

• నిర్మానుష్యంగా జిల్లా కేంద్రం





'సన్'డే

- జిల్లాలో రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- ఆదివారం 37.5 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు

జిల్లాలో భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ఎన్నడూ లేని విధంగా మార్చి ప్రారంభంలోనే అత్యధిక గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఆదివారం 37.5 గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో ప్రజలు ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరవుతున్నారు. ఎండతీవ్రతతో ఉదయం 11 అయితే చాలు రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఎండ తీవ్రతను తట్టుకునేందుకు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. చల్లని పానియాలు, నిమ్మరసం, కొబ్బరి బొండాలు, తదితర శీతల పానియాల వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారు. మధ్యాహ్నం సమయంలో ఉక్కపోతతో కూలర్లు, ఏసీలను ఆశ్రయిస్తున్నారు. చల్లని నీళ్ల కోసం రంజన్ల వైపు మొగ్గు చూపుతున్నారు. వడదెబ్బను తట్టుకునేందుకు ప్రజలు, వాహనదారులు క్యాపులు, హెల్మెట్, రుమాలులను ధరిస్తున్నారు. కాగా, ఆదివారం సెలవు దినం కావడంతో పాదచారులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు రోడ్లపైకి రానప్పటికీ పెళ్లిళ్ల అధికంగా ఉండటంతో ప్రజలు తప్పని పరిస్థితుల్లో బయటకు రావాల్సి వచ్చింది. దీంతో ఎండ వేడిమి తట్టుకోలేక ప్రజలు ఇబ్బంది పడ్డారు.

- స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

పట్టభద్రుల స్థానానికి జిల్లాలో 76.78 శాతం పోలింగ్

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి 96.46 శాతం పోలింగ్ నమోదు

కరీంనగర్‌లోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ఓట్ల లెక్కింపు

నేడు ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు

నిజామాబాద్ అర్బన్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సోమవారం నిర్వహించనున్నారు. గతనెల 27న పోలింగ్ ప్రక్రియ నిర్వహించగా సోమవారం కరీంనగర్‌లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించనున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 56మంది అభ్యర్థులు పోటీలో ఉండగా, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 38 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. గతంలో ఎన్నడూలేని విధంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు హోరాహోరీగా జరిగాయి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కాంగ్రెస్, బీజేపీ, ఇతర పార్టీలు పోటీ పడగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ పీఆర్‌టీయూతో పాటు బీజేపీ, ఇతర పార్టీలు తమ అభ్యర్థులను పోటీలో నిలుపడంతో అన్ని పార్టీలు విజయం కోసం తమ ప్రయత్నాలను చేశాయి. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జిల్లాలో 76.78 శాతం, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు 96.46 శాతం పోలింగ్ నమోదైంది. రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదు కావడంతో విజయ అవకాశాలపై నేతలు ఎవరి ధీమాలో వారు ఉన్నారు. కరీంనగర్‌లోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో సోమవారం ఉదయం 8గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలు కానుంది. పట్టభద్రుల ఓట్ల లెక్కింపుకు 21టేబుళ్లను, ఉపాధ్యాయ ఓట్ల లెక్కింపుకు 14టేబుళ్లను ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి ఫలితం సోమవారం రాత్రి వరకు వచ్చే అవకాశం ఉండగా.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫలితం కోసం రెండు రోజులు వేచి చూసే అవకాశం ఉంది.



పసుపు బోర్డు కార్యకలాపాలకు కసరత్తు



- జిల్లాలో త్వరలో మొదలు కానున్న పసుపు బోర్డు కార్యకలాపాలు
- కొత్త కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్న అధికారులు
- ఇక్కడి నుంచే ఇతర రాష్ట్రాల రైతుల సేవలు
- కార్యదర్శిగా ఐఏఎస్ అధికారి నియామకం


నిజామాబాద్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): పసుపు రైతుల కోసం ఏర్పాటు చేసిన పసుపు బోర్డు కార్యకలాపాలను మొదలు పెట్టేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. పసుపు రైతులకు మేలు జరిగేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోర్డుకు గత నెలలోనే చైర్మన్ నియామకాన్ని చేపట్టింది. సుగంధ ద్రవ్యాల బోర్డుతో పాటు ఇతర శాఖల నుంచి సిబ్బందిని ఈ బోర్డు పరిధిలోకి తీసుకువచ్చి కార్యకలాపాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. నిజామాబాద్‌లోని ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయడంతో పాటు ఇతర రాష్ట్రాల్లో ప్రాంతీయ కార్యాలయాలను ఏర్పాటు చేసి రైతులకు సేవలు అందించేందుకు సిద్ధమవుతున్నారు. జిల్లాలో మొదట కార్యాలయం ప్రారంభించడంతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఏర్పాటు చేసి సుమారు 27 రాష్ట్రాల్లోని పసుపు రైతులకు సేవలు అందించేందుకు సిద్ధమవుతున్నారు.

పలు రాష్ట్రాల్లో పసుపు సాగు

పసుపు రాష్ట్రంతో పాటు పలు రాష్ట్రాల్లో రైతులు పండిస్తున్నారు. అత్యధికంగా మహారాష్ట్రలో సాగు చేస్తున్నారు. మన రాష్ట్రంలో 60వేల ఎకరాలలోపు సాగు అవుతుండగా ఇతర రాష్ట్రాల్లో అంతకుమించి సాగు చేస్తున్నారు. మహారాష్ట్రలో లక్ష ఎకరాల వరకు పసుపు సాగు అవుతుండగా మధ్యప్రదేశ్, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాల్లో 60వేల ఎకరాలకు పైగా సాగు అవుతుంది. ఇవేకాకుండా అస్సాం, కేరళ, ఉత్తరప్రదేశ్, కర్నాటక, హర్యానా, పంజాబ్, సిక్కిం, మణిపూర్, అరుణాచల్‌ప్రదేశ్‌తో పాటు పలు రాష్ట్రాల్లో ఈ పసుపును సాగు చేస్తున్నారు. రైతులు ప్రతీ సంవత్సరం పంట వేస్తున్నారు. రాష్ట్రంలో ముఖ్యంగా జిల్లాలో నైజాం కాలం నుంచి సాగు చేయడం పసుపు బోర్డు కోసం రైతులు ఉద్యమాలు చేయడంతో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. స్థానిక ఎంపీ అర్వింద్ కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిస్థితిని వివరించడంతో ప్రభుత్వం ఈ బోర్డును ఏర్పాటు చేసింది. వాణిజ్య శాఖ పరిధిలో ఈ బోర్డు పనిచేయనుంది. ఈ బోర్డు కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లను చేస్తున్నారు. నిజామాబాద్ నుంచి కార్యకలాపాలు నిర్వహించేందుకు అంకాపూర్‌కు చెందిన సీనియర్ బీజేపీ నేత పల్లెగంగారెడ్డిని చైర్మన్‌గా నియమించింది. ఆయన ఆధ్వర్యంలో పసుపు బోర్డు కార్యకలాపాలను చేపట్టనున్నారు. ఇప్పటికే బాధ్యతలు చేపట్టిన ఆయన నిజామాబాద్‌లో కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటి వరకు సుగంధ ద్రవ్యాల బోర్డు పరిధిలో పసుపు రైతులకు సలహాలు, సూచనలు అందించారు. కొత్తగా బోర్డు ఏర్పాటు చేయడం వల్ల ఆ బోర్డు పరిధిలోని ఉద్యోగులతో పాటు ఇతర శాఖల నుంచి పసుపు బోర్డుకు డిప్యూటేషన్‌పై వేస్తున్నారు. కొత్త ఉద్యోగులను కూడా తీసుకుంటున్నారు. అవసరం మేరకు కాంట్రాక్టు ఉద్యోగులను కూడా తీసుకునేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. నిజామాబాద్‌లో మొదట కార్యాలయాన్ని ఏర్పాటు చేసి కార్యకలాపాలను నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. దాంట్లో భాగంగానే బోర్డు కోసం కేంద్ర ప్రభుత్వం కూడా సీనియర్ ఐఏఎస్ అధికారిని కార్యదర్శిగా నియమించింది. నాగాలాండ్ క్యాడర్‌కు చెందిన 2017 ఐఏఎస్ అధికారి ఎన్.భవానిశ్రీని కార్యదర్శిగా నియామకం చేసింది. ఆమె పసుపు బోర్డు కార్యదర్శిగా బాధ్యతలను చేపట్టడంతో పాటు కార్యకలాపాలను నిర్వహించనున్నారు. పూర్తిస్థాయిలో ఉద్యోగులను భర్తీ చేసిన తర్వాత కార్యకలాపాలను చేపట్టనున్నారు.

మహారాష్ట్రలో ప్రాంతీయ కార్యాలయం

నిజామాబాద్‌లో మొదట కేంద్ర కార్యాలయాన్ని ఏర్పాటు చేసిన తర్వాత మహారాష్ట్రలో ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తారు. వీటి తర్వాత ఇతర రాష్ట్రాల్లో కూడా కార్యాలయాలను పసుపు సాగుకు అనుగుణంగా ఏర్పాటు చేయనున్నారు. వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో పసుపు రైతులకు సరైన అవగాహన కల్పించడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తారు. పసుపు బోర్డు ద్వారా కొత్త వంగడాలతో పాటు యాంత్రీకరణ ప్రోత్సహిస్తారు. బోర్డు ద్వారా రైతులకు కొన్ని రకాల సబ్సిడీలను అందించడంతో పాటు సాగును పెంచనున్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల కోసమే ఈ బోర్డును ఏర్పాటు చేసిందని నూతన చైర్మన్ పల్లె గంగారెడ్డి తెలిపారు. పూర్తిస్థాయిలో కార్యకలాపాలను త్వరలోనే చేపడుతామని ఆయన తెలిపారు. కార్యాలయాన్ని ఏర్పాటు చేయడంతో పాటు బోర్డు ద్వారా పసుపు రైతులకు అవసరమైన సేవలను అందిస్తామని తెలిపారు.



ఇష్టారాజ్యం!

స్కానింగ్ సెంటర్లు, ల్యాబ్‌లపై చర్యలు శూన్యం..

- జిల్లాలో ఇష్టారాజ్యంగా ప్రైవేటు ఆసుపత్రుల తీరు
- తనిఖీలను మరిచిన వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు
- ఆర్మూర్ కేంద్రంగా వైద్య ఆరోగ్య శాఖ సెటిల్‌మెంట్లు
- గుట్టుచప్పుడు కాకుండా లింగనిర్ధారణ పరీక్షలు
- అనుమతులు లేకుండానే ఆసుపత్రులు, ల్యాబ్‌ల ఏర్పాటు
- చోద్యం చూస్తున్న జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ

నిజామాబాద్ అర్బన్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రైవేటు ఆసుపత్రుల ఆగడాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ప్రైవేటు ఆసుపత్రులపై వైద్య, ఆరోగ్య శాఖ అధికారుల నిఘా కొరవడడంతో ఆసుపత్రుల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదవారికి వైద్యం అందని ద్రాక్షలా మారడంతో ప్రైవేటు ఆసుపత్రులు దోపిడీకి పాల్పడుతున్నాయి. ఇటీవల జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో జరుగుతున్న ఘటనలు వైద్య ఆరోగ్య శాఖ అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా నిలుస్తున్నాయి. ఇటీవల ఆర్మూర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం వికటించి ఒక రోగి మృతి చెందిన ఘటనలో ప్రైవేటు ఆసుపత్రి నిర్వాహకుల తప్పిదం ఉన్నప్పటికీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మాత్రం చర్యలకు వెనకాడడం విస్మయానికి గురిచేస్తోంది.

గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం 1994 కింద లింగనిర్ధారణ పరీక్షలు చేయవద్దనే నిబంధనలు ఉన్నప్పటికీ జిల్లాలో యథేచ్ఛగా సాగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాల్సి ఉన్నా వైద్య శాఖ అధికారులు తనిఖీలు మర్చిపోయారు. జిల్లా వైద్య శాఖ కార్యాలయంలో నెలవారి సమీక్షలపై అధికారులు పరిమితం అవుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో జిల్లాలోని స్కానింగ్ సెంటర్లపై కలెక్టర్ ఆధ్వర్యంలో తనిఖీల కోసం ప్రత్యేక బృందం ఏర్పాటు చేశారు. ఇటీవల కాలంలో నగరంలోని అయ్యప్ప స్కానింగ్ సెంటర్‌లో అశ్లీల చిత్రాలను రికార్డు చేశారనే ఆరోపణలతో స్కానింగ్ సెంటర్‌ను మూసివేశారు. అయినప్పటికీ జిల్లాలో స్కానింగ్ సెంటర్ల ఆగడాలు కొనసాగుతూనే ఉన్నాయి. గర్భస్థ లింగనిర్ధారణ పరీక్షలు చేయడం చట్టప్రకారం నేరమైనప్పటికీ గుట్టు చప్పుడు కాకుండా పరీక్షలు కొనసాగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలోని ల్యాబ్‌లు విచ్చలవిడిగా రోగుల నుంచి ఇష్టారీతిన డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అనవసరమైన టెస్టుల పేరుతో రోగుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నా అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. జిల్లాలోని స్కానింగ్ సెంటర్లు, ల్యాబ్‌లు రోగులను దోపిడి చేస్తున్నా.. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మాత్రం అటువైపు చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది.

తీసుకోవడంలో వెనకడుగు వేయడం విమర్శలకు తావిస్తోంది. ప్రైవేటు ఆసుపత్రులతో పాటు ప్రభుత్వ ఆసుపత్రులలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జిల్లా వైద్య శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల కలెక్టర్ జిల్లాలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేస్తున్నా.. జిల్లా వైద్య శాఖ అధికారులు మాత్రం తనిఖీలను మరిచిపోయారు. ప్రైవేటు ఆసుపత్రులపై ఫిర్యాదులు వస్తే డిప్యూటీ డీఎంహెచ్‌వోలు విచారణకు వెళ్లాల్సి ఉండగా ఇటీవల ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా.. జిల్లాస్థాయి అధికారులే విచారణకు వెళ్లడం

స్పందించని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

జిల్లాలో వైద్య శాఖ అధికారుల తనిఖీల విషయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాజశ్రీని వివరణ కోసం 'ఆంధ్రజ్యోతి' ఫోన్‌లో సంప్రదించగా ఆమె స్పందించ లేదు. ఫోన్ చేసినప్పటికీ లిఫ్ట్ చేయలేదు.



ప్రైవేటు ఆసుపత్రులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం (ఫైల్)

నగరంలోని ఖలీల్‌వాడిలోగల ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యునికి బదులు రిసెప్షనిస్ట్ ఫీజు తీసుకొని ప్రిస్క్రిప్షన్ రాయడం వివాదానికి కారణమైంది. అయినప్పటికీ వైద్య శాఖ అధికారులు ఆ ఆసుపత్రిపై చర్యలు పలు అనుమానాలకు తావిస్తోంది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో పనులన్నీ ఆర్మూర్ కేంద్రంగా జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అక్కడి నుంచే వైద్య ఆరోగ్య శాఖ సెటిల్‌మెంట్‌లను జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

ప్రైవేటు ఆసుపత్రులపై కొరవడిన నిఘా

జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నప్పటికీ జిల్లా వైద్య శాఖ అధికారులు మాత్రం చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రైవేటు ఆసుపత్రులు గ్రామస్థాయిలో ఆర్ఎంపీలను ఏజెంట్లుగా పెట్టుకొని తమ వ్యాపారాన్ని యథేచ్ఛగా నిర్వహిస్తున్నా.. వైద్య శాఖ అధికారులు మాత్రం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల మాక్లూర్ మండలం కల్లెడకు చెందిన ఓ యువతి ఆర్ఎంపీ సూచనలతో గర్భనిరోధక మాత్రలు వేసుకోగా అది వికటించి మృతి చెందిన సంఘటనలో ఆర్ఎంపీని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. ఇలా జిల్లాలో ఎంతో మంది ఆర్ఎంపీలు, పీఎంపీలు ఎలాంటి అనుమతులు లేకుండానే విచ్చలవిడిగా వైద్య సేవలను అందిస్తూ అమాయక ప్రజల ప్రాణాలు సైతం తీస్తున్నా.. అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడం లేదు.

అనుమతులు లేకుండా ఏర్పాటవుతున్న ఆసుపత్రులు, ల్యాబ్‌లు

జిల్లాలో విచ్చలవిడిగా ఆసుపత్రులు ఏర్పాటు అవుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండానే జిల్లాలోని పలు మండల కేంద్రాలతో పాటు జిల్లా కేంద్రంలో పుట్టగొడుగుల్లా ఆసుపత్రులు పుట్టుకొస్తున్నాయి. ఆసుపత్రులతో పాటు స్కానింగ్ సెంటర్లు, ల్యాబ్‌లు సైతం ఎలాంటి అనుమతులు లేకుండానే ఏర్పాటు అవుతున్నాయి. నిరంతరం తనిఖీలు చేయాల్సిన వైద్య శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంతో ప్రైవేటు ఆసుపత్రుల తీరు ఇష్టారాజ్యంగా మారుతోంది. కలెక్టర్ చొరవ చూపి నిరంతరం తనిఖీలు జరిగేలా చర్యలు తీసుకుంటేనే ప్రైవేటు ఆసుపత్రుల ఆగడాలకు అడ్డుకట్ట పడే అవకాశాలు ఉన్నాయి.



ఆధునికీకరణ దిశగా అడుగులు

- డంపింగ్ యార్డులో చెత్తను తొలగించే దిశగా నగరపాలక సంస్థ
- బయోమైనింగ్ యంత్రాలతో శుద్ధి
- వేరుచేసిన చెత్తను ఎరువుగా అమ్మకాలు

7

బస్టాండు లేకపోవడం సిగ్గుచేటు

● కోటగిరిలో సీపీఐ నాయకులు విమర్శ



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

కోటగిరి,మార్చి 2(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండల కేంద్రంలో ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండు లేకపోవడం సిగ్గుచేటని సీపీఐ నాయకులు విట్టల్ గౌడ్ విమర్శించారు. మం డల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఆదివారం సీపీఐ నాయకులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పాత బస్టాండు శిథిలావస్థకు చేరడంతో ప్రయాణికులు రోడ్లపై నిలబడి బస్సులు ఎక్కాల్సి వస్తుందన్నారు. మహిళలు బస్సులు వచ్చేవరకు షాపుల ముందు నిలబడాల్సి వస్తోందని పేర్కొన్నారు. వందలాది మంది విద్యార్థులు ఉన్నత చదువుల కోసం బోధన్, నిజామాబాద్ పట్టణాలకు వెళ్ళి వస్తుంటారన్నారు. చుట్టూ పక్కల గ్రామాల నుంచి మండల కేంద్రానికి పాఠశాల, కళాశాల స్థాయి విద్యార్థులు నిత్యం వస్తుంటారన్నారు. బస్టాండు సౌకర్యం లేక విద్యార్థినిలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. వేసవి కాలంలో ప్రయాణికులు మరింత ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. బస్టాండు నిర్మాణానికి నిధులు మంజూరైన ఇప్పటి వరకు పనులు చేపట్టకపోవడం సిగ్గు చేటన్నారు. ప్రస్తుతం ఉన్న బస్టాండు స్థలంలో బస్టాండు నిర్మిస్తే ఎలాంటి ఉపయోగం లేదన్నారు. అంగడి బజార్లో ఖాళీ స్థలం ఉన్నందున బస్టాండు నిర్మాణం అక్కడ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గంగాధర్, రాములు, వీరేశం, గంగాధర్ తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్యశిబిరం



బడాభీమ్‌గల్‌లో వైద్యపరీక్షలు చేస్తున్న సిబ్బంది

భీమ్‌గల్‌రూరల్, మార్చి2(ఆంధ్రజ్యోతి): మండలంలోని బడాభీమ్‌గల్ గ్రామంలో శ్రీ శివసాయి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఈ వైద్యశిబిరాన్ని ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సాయికుమార్ ప్రారంభించారు. ఈ శిబిరాన్ని వంద మంది చిన్నపిల్లలకు సుమారు 400మందికి ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమ్‌గల్‌లో ఆసుపత్రి ప్రారంభించి ఐదేళ్ళు అవుతుందని, ఇప్పటి వరకు 23ఉచిత క్యాంపులు నిర్వహించామన్నారు. తమ గ్రామంలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు సాయికుమార్‌ను గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సాయిబాబా, కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో వైద్యులు సూర్యనారాయణ, జైపాల్, ప్రదీప్, అనిల్, గ్రామాభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు దండు మహేష్, బుర్ర శ్రీనివాస్, పల్లె మహిపాల్, కిషన్, నెల్ల శ్రీనివాస్, రగులా లింబాద్రి, మూత లింబాద్రి, స్వామి,బోజన్న, రగుల మోహన్, ఆసుపత్రి సిబ్బంది అవంతిక, రమ్య, నందిని, లావణ్య, సాబుద్దిన్, అలం కృష్ణ, ముకేష్, ప్రకాష్, సాయి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

పాతకక్షలతో ఒకరిపై దాడి


● ఒకరికి తీవ్రగాయాలు



దాడిలో గాయపడ్డ నాగరాజు

ఆర్మూర్‌టౌన్, మార్చి2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దేగాం గ్రామంలో పదునైన ఆయుధాలతో పలువురు దాడిచేయగా ఒకరికి తీవ్రగాయాలై జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. స్థానికులు, బాధిత కుటుంబసభ్యులు తెలిపిన సమాచారం మేరకు మండలం లోని దేగాం గ్రామానికి చెందిన గంగారాజు దగ్గర బంధువులతో రెండేళ్ళ క్రితం తగదాలు ఏర్పడ్డాయి. ఇరువర్గాల గొడవ కులపంచాయతీకి రాగా గంగారాజు కుటుంబాన్ని కులబహిష్కరణ చేశారు. ఈ విషయమై పలుమార్లు స్థానిక పోలీస్‌స్టేషన్‌తో పాటు జిల్లా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో గంగాధర్ కుటుంబంపై దగ్గరి బంధువులు పగ పట్టారు. ఇదీలా ఉండగా ఆదివారం గంగారాజు కుమారుడు నాగరాజు పొలం పనులు ముగించుకొని ఇంటికి వస్తుండగా లక్ష్మీనర్సింహ ఆలయం వద్ద దగ్గర బంధువులతో వాగ్వాదం చోటు చేసుకుంది. వీరందరు కలిసి నాగరాజును పదునైనా ఆయుధాలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. విషయం తెలుసుకున్న తండ్రి గంగారాజు ఆర్మూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించే సమయంలో నాగరాజుపై మళ్ళీ దాడి చేయడానికి ప్రయత్నించారు. దీంతో ఆసుపత్రిలో ఘర్షణ వాతా వరణం నెలకొనడంతో ఆసుపత్రి సిబ్బంది భయభ్రాంతులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఆసు పత్రికి వచ్చి పలువురిని సముదాయించారు. తీవ్రంగా గాయపడిన నాగరాజును చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. సంఘటనపై ఎలాంటి ఫిర్యాదు రాకపోవడంతో కేసు నమోదు చేయలేదని ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు.


రాజరాజేశ్వరస్వామి విగ్రహాల ఊరేగింపు



పల్లకిని గుట్టపై నుంచి గ్రామానికి తీసుకువెళ్తున్న భక్తులు

వేల్పూర్, మార్చి2(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం మోతె గ్రామస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రాజరాజేశ్వరస్వామిని గుట్ట ఆలయం నుంచి ఆదివారం సాయంత్రం పల్లకిపై డప్పువాయిద్యాల మధ్య గ్రామ ఆలయానికి తీసుకొచ్చారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం రాజరాజేశ్వరస్వామిని పల్లకిపై ఉంచి గ్రామ ప్రధానవీధులగుండా డప్పువాయిద్యాలతో ఊరేగింపుగా జాతర జరిగే గుట్ట ఆలయానికి తీసుకువెళ్ళారు. అక్కడ భక్తుల నైవేద్యాలు సమర్పించారు. దర్శనమిచ్చిన రాజరాజేశ్వరుని జాతర, రథోత్సవం వైభవంగా జరిగింది. రాత్రి గుట్ట ఆలయంలో నిద్రపోయిన రాజరాజేశ్వరస్వామిని పల్లకిపై వైద్యాల మధ్య భక్తులు శివనామస్మరణాలతో గ్రామ ఆలయానికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా భక్తులు బారులు తీరి స్వామివారికి ప్రత్యేక పూజలతో మొక్కులు తీర్చుకున్నారు.

పోలీసు శాఖలో మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి



మాజీ స్పీకర్ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అదనపు డీసీపీ బస్వారెడ్డి



శ్రీపాదరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు



నివాళులర్పిస్తున్న దృశ్యం

ఖిల్లా, మార్చి 2 (ఆంధ్రజ్యోతి):మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని పోలీసు శాఖ కార్యాలయంలో ఆదివారం వేడుకలను నిర్వహించారు. ఇన్‌చార్జి పోలీస్ కమిషనర్ సింధూశర్మ ఆదేశాల మేరకు అదనపు డీసీపీ జి.బస్వారెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ మాట్లాడుతూ శ్రీపాదరావు ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులను పట్టించుకునే వారని అన్నారు. ఈ సంద ర్భంగా 1999లో మహదేవ్‌పూర్ మండలం అన్నారంకు తన అనుచర వర్గంతో వెళ్లి వస్తున్న సమయంలో మార్గమధ్యంలోనే అడవుల్లో ఆయన వాహనాన్ని నక్సలైట్లు ఆయనతో మాట్లాడాలని చెప్పి అడవిలోకి తీసుకెళ్లి దారుణంగా హతమార్చారని అన్నారు. ఈ సంఘటన అప్పట్లో రాష్ట్రాన్ని కుదిపేసిందని గుర్తు చేశారు. ఏఅపకారం తలపెట్టని నాయకుడిని నిష్కారనంగా హత మార్చిన మావోయిస్టులపై విమర్శలు వెల్లువెత్తాయని తెలిపారు. దీంతో రాజకీయ అనిశ్చిత పరిస్థితి నెలకొందన్నారు. ప్రజల కోసం తుపాకులు పట్టినట్లు చెప్పుకునే మావోయిస్టులు ఇలాంటి దుశ్చర్యాలకు పాల్పడడాన్ని ప్రతీ ఒక్కరు విమర్శించారని అన్నారు. ఆయన ఇప్పటికి ప్రజల హృదయాల్లో చిరస్థాయిలో నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ ఏఆర్ రాంచందర్‌రావు, సిబ్బంది శంకర్, ఆర్ఐ వెల్ఫేర్ శ్రీనివాస్, ఆర్‌టీ సీఐ సతీష్, ఆర్ఎస్ఐ నిశిత్, ఐటీకోర్, పోలీస్ కంట్రోల్ రూమ్, సెంట్రల్ కంప్లేయింట్, స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఖిలా:మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో వేడుకలను నిర్వహించారు. ఆదివారం ఆయన చిత్రపటానికి ముఖ్య కార్యనిర్వాహణ అధికారి సాయాగౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్య కార్యనిర్వాహణ అధికారి సాయన్న, కార్యాలయ సిబ్బంది మహేష్, భాస్కర్, తదితరులు ఉన్నారు.

నిజామాబాద్ అర్బన్:శాసనసభ మాజీ స్పీకర్ దూదిళ్ల శ్రీపాధరావు జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకలకు అదనపు కలెక్టర్ అంకిత్ విచ్చేసి శ్రీపాధరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో శాసనసభ స్పీకర్‌గా శ్రీపాధరావు అందించిన సేవలను స్మరిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ముత్తెన్న, ఎన్ఐసీ అధికారి మధు, కలెక్టరేట్ ఏవో ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ కల్చరల్:మాజీ స్పీకర్ శ్రీపాధరావుకు జిల్లా గ్రంథాలయ సంస్థ ఘన నివాళులు అర్పించింది. ఆదివారం ఆయన జయంతిని పురస్కరించుకొని గ్రంథాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ లైబ్రేరియన్ తారకం మాట్లాడుతూ శ్రీపాధరావు విలువలతో కూడిన రాజకీయ నాయకుడిగా ఎదిగారని ప్రజల కోసమే తన జీవితాన్ని ధారపోశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రికార్డు అసిస్టెంట్ అభిలాష్, భాగ్యలక్ష్మి, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

సాలూర ఎత్తిపోతల వద్ద
ఉద్యోగులపై గుర్తు తెలియని వ్యక్తుల దాడి

బోధన్‌రూరల్,మార్చి2(ఆంధ్రజ్యోతి): సాలూర ఎత్తిపోతల పంప్ హౌస్ వద్ద శనివారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. ట్రాన్స్‌ఫార్మర్స్ కాయిల్స్ చోరీ చేయడానికి వచ్చిన దొంగలు అక్కడే ఉన్న ఆపరేటర్, వాచ్‌మెన్‌లను అడ్డగించారు. దీంతో దొంగలు వారిని తాళ్లతో కట్టివేసి అక్కడి నుండి పరారీ అయ్యారు. ఆపరేటర్ లక్ష్మణ్, వాచ్‌మెన్ నర్సయ్యలను తాళ్లతో నిర్బంధించి ట్రాన్స్‌ఫార్మర్స్ కాయిల్స్ చోరీ చేయడానికి యత్నించారు. ఎత్తిపోతల పంప్‌హౌస్, ట్రాన్స్‌ఫార్మర్లకు తాళాలు ఉండడంతో వారు పరారీ అయ్యారు. గుర్తు తెలియని దొంగలను పట్టుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

● రైతుల ఆందోళన

ప్రస్తుతం వరిపంట పొట్టదశలో ఉందని అసలు ఎండకాలం ఎండలు మండుతుండడంతో పంటకు నీరు అందక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో ట్రాన్స్‌ఫార్మర్ల చోరీలు జరుగుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలకు నీరు సరిపోవడం లేదని ఇలాంటి సమయంలో ట్రాన్స్‌ఫార్మర్లు పోతే వరిపొలాలు ఎండిపోతున్నాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎత్తిపోతల పథకాల వద్ద ట్రాన్స్‌ఫార్మర్లు పాడైనా, చోరీ అయినా కొత్త వాటిని తీసుకోవడానికి రైతులు అనేక అవస్థలు ఎదుర్కోవాల్సి వస్తుందని రైతులు పేర్కొన్నారు. అన్నదాతలను ఆదుకోవాలని, ట్రాన్స్‌ఫార్మర్ల చోరీ జరగకుండా పోలీసులు చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. పోలీసులు దొంగలపై నిఘా పెట్టాలని, ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాల నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. పరారీ అయిన దొంగలు మరాఠీలో మాట్లాడడంతో మహారాష్ట్ర వారు ఉండవచ్చని ఆపరేటర్, వాచ్‌మెన్‌లు భావిస్తున్నారు. ఈ సందర్భంగా పోలీసులు అన్ని కోణాల్లో విచారించి ట్రాన్స్‌ఫార్మర్ దొంగలను పట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి మాట్లాడుతూ సీసీ ఫుటేజీల ద్వారా అన్ని కోణాల్లో విచారించి దొంగలను త్వరలోనే పట్టుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైతులు తమ ఆందోళన విరమించారు.



ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలిస్తున్న పోలీసులు

ఘనంగా లక్ష్మీనర్సింహస్వామి విగ్రహాల పునఃప్రతిష్ఠాపన

డొంకేశ్వర్ మార్చి 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్నారం గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీలక్ష్మీనర్సింహస్వామి ప్రతిష్ఠాపన వేడుకలకు ఆలయం ముస్తాబైంది. ఇక్కడి ఆలయంలో గల దేవతమూర్తుల విగ్రహం పునప్రతిష్ఠాపనోత్సవ కార్యక్రమాన్ని మూడురోజుల పాటు అంగరంగా వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ, గ్రామ కమిటీ సభ్యులు సర్వం సిద్ధం చేశారు. ఈనెల 4 నుంచి 6 వరకు ఉత్సవాలు జరుగనున్నాయి. 4న జలాధివాసం, 5న భగవత్ ఆరాధన, విగ్రహ పంచామృత అభిషేకం, ద్యానవాసము, దేవత మంత్ర ఆవనము, పుష్ప, ఫల శతాదివాసము, 6న దేవతమూర్తుల మంత్రి హవనము, యంత్ర ప్రతిష్ఠా విగ్రహప్రతిష్ఠ ధ్వజస్తంభ ప్రతిష్ఠ, జయ విజయ ప్రతిష్ఠ, గరుడ శిఖర ప్రతిష్ఠ, లక్ష్మీనర్సింహస్వామి ప్రాణప్రతిష్ఠ, కన్యదానము, శాంతి కల్యాణం మహాదశీర్వవనము చేపట్టనున్నారు. ఎంతో ప్రాశస్త్యం గల ఇక్కడి ఆలయాన్ని ఇటీవల సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఈ ప్రతిష్ఠాపనకు హంపీ విరూపక్ష విదారణ్య భారతిస్వామి, బాలయోగి రాములు, మహరాజ్ సమక్షంలో విగ్రహ ప్రతిష్ఠాపన చేయనున్నారు.



ముస్తాబైన ఆలయం

విహారయాత్రకు వెళ్లిన మోకన్‌పల్లి కేజీబీవీ విద్యార్థులు

నవీపేట,మార్చి2(ఆంధ్రజ్యోతి): మండలంలోని మోకన్‌పల్లి కస్తూర్బా బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆదివారం విజ్ఞాన విహార యాత్రకు వెళ్లారు. ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక పరిశోధన కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా(పీఎంశ్రీ)ఎక్స్‌పోజర్ విజిట్‌లో భాగంగా విద్యార్థులు హైదరాబాద్‌లోని సాలర్‌జంగ్ మ్యూజియం, బిర్లా మందిరాన్ని సందర్శించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిణి కవిత, ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.



హైదరాబాద్‌లో కేజీబీవీ విద్యార్థులు

ఇరిగేషన్ స్థలం కబ్జాలో మాజీ సర్పంచ్ హస్తం

● బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్

ముప్కాల్, మార్చి2(ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోని ప్రధానమైన లక్ష్మీ కాలువ కబ్జాలో ముప్కాల్ మాజీ సర్పంచ్ హస్తం ఉందని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ ఆరోపించారు. , అక్రమంగా నిర్మించిన షట్టర్లను ఖాళీ చేయాలని ఆ శాఖ అధికారులు ఆదేశించినా, కోర్టు స్టే ఆర్డర్ పేరుతో అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ఆదివారం ముప్కాల్ మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ 70/1, 70/2, 70/3 సర్వేలోని 400 గజాలస్థలాన్ని కబ్జా చేసి షట్టర్లు నిర్మించి అద్దెకిచ్చారని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన వ్యాపార సముదాయాలను కూల్చకుండా స్టే పేరుతో అబద్ధపు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తప్పుడు సర్వేనెంబర్‌లతో కోర్టును సైతం తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ఇటీవల నిర్మించిన ఫంక్షన్‌హాల్‌కు పర్మిషన్ ఇవ్వలేదని, సరైన రోడ్డు మార్గం కూడా లేదన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, అధికార పార్టీ ముఖ్యనేతను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు, పాలకులు అక్రమాలకు వత్తాసు పలుకకుండా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.



మాట్లాడుతున్న బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు

పట్టణంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్



మురికికాలువలు శుభ్రం చేస్తున్న కార్మికులు

భీమ్‌గల్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు 2వ వార్డులో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా మురికికాలువలను శుభ్రం చేసి కాలువల్లో నుంచి తీసిన చెత్తను ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డుకు తరలించారు. మార్చి 1నుంచి పట్టణంలోని అన్ని వార్డులో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌ను ఈనెల 18వరకు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ గోపు గంగాధర్ అన్నారు. తడిపొడి చెత్త వేరు చేయడం, ఇంట్లో పొగా చేసిన చెత్తను మున్సిపల్ వాహనంలో వేయడం అలవాటు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్‌చార్జీ ఇన్‌స్పెక్టర్ సున్నపు ఓంకార్, వార్డు అధికారి కొత్వల నవీన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ పల్లికొండ శ్రీధర్, జవాన్ రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

మోచి సంఘం నూతన కార్యవర్గం

ఆర్మూర్‌టౌన్, మార్చి2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో మోచి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మోచి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ్లపు ముత్యం తెలిపారు. మోచిలను ఎస్సీ బీ కేటగిరిలో చేర్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. 12శాతం రిజర్వేషన్‌లు శాతం పెంచాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. గౌరవ అధ్యక్షునిగా ఓటర్‌కర్ గంగాధర్, ప్రధానకార్యదర్శిగా కొండ్లెపు సుధాకర్, కోశాధికారిగా సాయిలు, సంయుక్త కార్యదర్శి ప్రవీన్‌లను ఎన్నుకున్నారు.

బోధన్‌లో వ్యక్తి అదృశ్యం

బోధన్‌రూరల్,మార్చి2(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ ప్రాంతానికి జొరీగల శేఖర్ అనే వ్యక్తి శనివారం అదృశ్యమయ్యాడని అతని భార్య జ్యోతి పోలీసులకు ఫిర్యాదు చేసిందని బోధన్ టౌన్ సీఐ వెంకట నారాయణ తెలిపారు. శేఖర్ ఫైనాన్స్ డబ్బులు వసూలు చేయడానికి మెట్‌పల్లి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయల్దేరి వెళ్లాడని, కొంతసేపటి తర్వాత శేఖర్ భార్య జ్యోతి ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ రావడంతో ఆఫీస్‌కి వెళ్లి పరిశీలించగా అక్కడ తన భర్త మోటార్ సైకిల్, సెల్‌ఫోన్, ఇతర వస్తువులు అన్ని ఆఫీస్‌లోనే ఉన్నాయని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమె భర్త గురించి చుట్టు పక్కల బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదని ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నామన్నారు.

మందర్నాలో యువకుడి ఆత్మహత్య

బోధన్‌రూరల్,మార్చి2(ఆంధ్రజ్యోతి): సాలూర మండల కేంద్రంలోని మందర్నా గ్రామానికి చెందిన కే.రాజేందర్ అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు తండ్రి మల్లుగొండ ఫిర్యాదులో పేర్కొన్నట్లు రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. మృతుడి తండ్రి మల్లుగొండ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామన్నారు.

మోతెలో కలుషితమైన నీటి సరఫరా

వేల్పూర్, మార్చి2(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం మోతె గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సరఫరా అవుతున్న తాగునీరు కలుషీతమై రావడం పట్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీరు గ్రామానికి సంబంధించిన వాటర్‌ట్యాంకులు నింపి పైపుల ద్వారా ఇంటింటికి సరఫరా చేస్తున్నారు. కాగా గత కొన్ని రోజుల నుంచి సరఫరా అవుతున్న తాగునీరు గోధుమ రంగుతో కూడిన కలుషీతమైన తాగునీరు వస్తుందని గ్రామ స్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగునీరు సరఫరా చేసే పైప్‌లైన్ లీకేజీ కావ డం వల్ల మురుగుతో కూడిన రంగు నీరు పైప్‌లైన్‌లోకి వెళ్లి నీరు కలుషీత మవుతుందని గ్రామస్థులు అంటున్నారు. ఇప్పటికైనా మిషన్ భగీరథ, గ్రామపంచాయతీ అధికారులు తాగునీరు కలుషీతం కాకుండా పైప్‌లైన్ లీకేజీలను మరమ్మ తులు చేసి సురక్షితమైన తాగునీరు అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం



వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

వేల్పూర్, మార్చి2(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండల కేంద్రంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న పోతులూరీ వీరబ్రహ్మేంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారి కళ్యాణం, రథోత్సవం వైభవంగా నిర్వహించారు. విశ్వకర్మ బ్రహ్మణ ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతి ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం స్వామివారి కళ్యాణం నిర్వహించగా భక్తులు తిలకించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. రాత్రి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్వామివారి రథోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు గంగాధర్, సంఘ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

ఆర్మూర్‌రూరల్, మార్చి2(ఆంధ్రజ్యోతి):ఆలూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2002-03 విద్యాసంవత్సరం పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 23ఏళ్ల తర్వాత ఒకే చోట కలుసు కున్న విద్యార్థులు అనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనం దోత్సహాల మధ్య గడిపారు. ఈ సందర్భంగా తమకు విద్యబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మా నించి మెమొంటోలు అందజేశారు. విద్యార్థులు తమ కుటుంబసభ్యులతో కలిసి పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి రావడంతో పాఠశాలలో పండగ వాతావ రణం నెలకొంది. భవిష్యత్‌లో మరిన్ని సమావేశాలు నిర్వహించి పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారాన్ని అందించాలని నిర్ణయించుకున్నారు. ఈకార్యక్రమంలో కల్లెం సాయిరెడ్డి, అనిల్, రాజు, పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫటా.. ఫట్...

అర్హులైన కూలీలకు ఉపాధి కల్పించడమే లక్ష్యం

● పద్మ, ఏపీఎం, ఉమ్మడి మద్నూర్



ఉమ్మడి మద్నూర్ మండలంలో అర్హులైన కూలీలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఉమ్మడి మద్నూర్ మండల ఏపీఎం పద్మ అన్నారు. మంగళవారం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.

ఆంధ్రజ్యోతి: ఉమ్మడి మండలంలో ఎన్ని జాబ్ కార్డులు ఉన్నాయి. ఎంత మంది పని చేస్తున్నారు. 2024-25 సంవత్సరానికి ఎంత ఖర్చు చేశారు?

ఏపీఎం: ఉమ్మడి మద్నూర్ మండలంలో 15,210 జాబ్ కార్డులు ఉండగా, వాటిలో 8,684 మంది ఉపాధి కూలీలు పని చేస్తున్నారు. 2024-25 సంవత్సరంలో రూ.202.41 లక్షల పనులు జరిగాయి. వాటిలో మెటీరియల్ వాటా కింద రూ.36.12 వాడుకున్నాం. మిగతా ఉపాధి కూలీకి చెల్లించడం జరిగింది.

ఆంధ్రజ్యోతి: ఉపాధి కూలీలకు వేసవి భత్యం రావడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి?

ఏపీఎం: వేసవిలో పని చేస్తున్న కూలీలకు ఫిబ్రవరి నెలలో 20 శాతం, మార్చి మాసంలో 25 శాతం, ఏప్రిల్, మే మాసాల్లో 30 శాతం, జూన్‌లో 20 శాతం అలవెన్స్‌గా చెల్లిస్తుండేవారు. ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం గతంలో వినియోగించిన సాఫ్ట్ వేర్ కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. రెండు సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం ఎన్ఐసీ సాఫ్ట్ వేర్ ప్రవేశపెట్టింది. దీంతో రెండు సంవత్సరాలుగా ఉపాధి హామీ కూలీ చెల్లింపు నేరుగా కేంద్ర ప్రభుత్వం ఎన్ఐసీ సాఫ్ట్‌వేర్ ద్వారా చెల్లిస్తుంది. కూలీ రూ.300 పెంచడం వల్ల అందులోనే కలిపి వేసవి భత్యం అందజేస్తుంది.

ఆంధ్రజ్యోతి: ఈజీఎస్ పూర్తి సమాచారం తెలుసుకోవడానికి కొత్తగా ఎటువంటి యాప్ ఏర్పాటు చేశారు?

ఏపీఎం: కేంద్ర ప్రభుత్వం ఈజీఎస్ నిధులు, పనుల సమాచారం తెలుసుకోవడానికి అందుబాటులోకి జన్‌మన్ నరేగా అనే యాప్ సెల్ ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

ఆంధ్రజ్యోతి: జన్‌మన్ నరేగా యాప్‌తో ఎవరికి లాభం?

ఏపీఎం: జన్‌మన్ నరేగా యాప్ ద్వారా ఉపాధి కూలీలు తాము పనులు చేసిన వివరాలను ఎంత మొత్తంలో డబ్బులు వచ్చాయో తెలుసుకోవచ్చు. పని చేసిన దానికి సంబంధించిన డబ్బులు వచ్చాయా లేదా ఈ యాప్ ద్వారా తెలుస్తుంది.

ఆంధ్రజ్యోతి: కార్యాలయాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేశారా?

ఏపీఎం : ఈ ఏడాది ప్రతి గ్రామ పంచాయితీ కార్యాలయాలతో పాటు మం డల కేంద్రంలోని ప్రతి కార్యాలయంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసే విధంగా లక్ష్యం పెట్టుకున్నాను.

ఆంధ్రజ్యోతి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఎంత మందిని ఎంపిక చేశారు?

ఏపీఎం: రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుంచి అమలు చేసిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద జిల్లా అధికారులు పంపిన జాబితా ప్రకారం 727 మందిని ఎంపిక చేశారు.

ఆంధ్రజ్యోతి: ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో ఎంపిక కావడానికి ఉపాధి కూలీగా ఉండాలని ప్రభుత్వం నిబంధనలు పెట్టడంతో కొత్తగా జాబ్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారా?

ఏపీఎం: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఉపాధి హామీ పథకం పనులకు అనుసంధానం చేయడంతో కొత్త జాబ్ కార్డుల కోసం చాలా మంది దరఖాస్తులు చేసుకుంటున్నారు. ముందుగా ఆయా గ్రామ పంచాయితీలో దరఖాస్తులు చేసుకోవాలని సూచిస్తున్నాం. గ్రామ పంచాయతీల నుంచి వచ్చిన దరఖాస్తుల ఆధారంగా జాబ్ కార్డులను అందజేస్తాం.

● (ఆంధ్రజ్యోతి, మద్నూర్)



బయో మైనింగ్ చేస్తున్న యంత్రాలు



పేరుకుపోయిన చెత్త డంప్



చెత్తను టిప్పర్‌లో నింపుతున్న దృశ్యం

ఆధునికీకరణ దిశగా అడుగులు

● డంపింగ్ యార్డులో చెత్తను తొలగించే దిశలో నగర పాలక సంస్థ ● బయో మైనింగ్ యంత్రాలతో శుద్ధి
● వేరు చేసిన చెత్తను ఎరువుగా అమ్మకాలు ● ఇప్పటికే 22 వేల మెట్రిక్ టన్నుల చెత్తను తీసివేత

సుభాష్‌నగర్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థ ఏర్పాటు చేసిన డంపింగ్‌యార్డు ఆధునికీకరణ దిశగా అడుగులు వేస్తుంది. డంపింగ్ యార్డులో ఆధునీకరణ యంత్రాలతో చెత్తను శుద్ధి చేసేలా బయోమైనింగ్ యంత్రాలను ఏర్పాటు చేశారు. తడి, పొడి చెత్తను బయోమైనింగ్ ద్వారా వేరుచేసి శుద్ధి చేస్తున్నారు. నగరపాలక సంస్థ పరిధిలో డంపింగ్‌యార్డును నాగారం అటవీ ప్రాంతంలో సుమారు 51ఎకరాల్లో ఏర్పాటు చేశారు. 60 డివిజన్ల నుంచి రోజువారీగా సుమారు 250నుంచి 280 మెట్రిక్ టన్నుల వరకు చెత్తను సేకరించి డంపింగ్‌యార్డుకు చేరవేస్తున్నారు. కార్పొరేషన్‌కు చెందిన 112 వాహనాల్లో ప్రతిరోజు ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించి డంపింగ్‌యార్డుకు చేరవేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా చెత్త పేరుకుపోయింది. సుమారు 4లక్షల 50వేల మెట్రిక్ టన్నుల చెత్తను ఇప్పటి వరకు నగరపాలక సంస్థ సేకరించింది. ఇప్పటి వరకు సేకరించిన తడిచెత్త, పొడి చెత్తతో డంపింగ్‌యార్డు మొత్తం గుట్టలుగుట్టలుగా పేరుకుపోయింది. వీటి నుంచి దుర్వాసన సైతం వస్తుండడంతో నగర పాలక సంస్థ అధికారులు డంపింగ్‌యార్డులోని చెత్తను తొలగించేందుకు బయోమైనింగ్ యంత్రాలను ఏర్పాటు చేశారు. తొలుత డీజిల్ ద్వారా బయోమైనింగ్ యంత్రాలను నడిపించిన అనంతరం 27 సెప్టెంబర్ 2024 నుంచి కరెంట్ ద్వారా యంత్రాలను నడిపించి తడి, పొడి చెత్తను వేరుచేసి శుద్ధి చేస్తున్నారు. ఇప్పటి వరకు సుమారు 23వేల మెట్రిక్ టన్నుల చెత్తను శుద్ధీకరించారు.

బయోమైనింగ్ యంత్రాల పనితీరు

తడి, పొడి చెత్తను వేరు చేయడానికి ప్రత్యేక యంత్రాలతో శుద్ధి చేస్తున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యంత్రాలు ప్లాస్టిక్, మట్టి, రాళ్లు, ఇతర వ్యర్థాలను వేరుచేసి గుట్టలుగా చేయనున్నారు. మొదటగా లెగసీవెస్ట్ అంతటిని విండ్‌రోజ్‌గా సమకూర్చి వాటిపై బయోకల్చర్ ఇనాక్యులమ్ కెమికల్స్‌ను చల్లనున్నారు. చెత్తలో వేడిని ఉత్పత్తిచేసి వాసన పోయేలా చేస్తున్నారు. దీంతో కంపోస్ట్ ఎరువు తయారీకి ఉప యోగపడేలా చేస్తున్నారు. ఇలా స్రేచేసి ఆరబెట్టిన చెత్తను కంపోస్టు గాను, రాళ్లగా విభజించనున్నారు. కంపోస్ట్, రాళ్లను సైతం వివిధ పనుల్లో ఉపయోగించనున్నారు. ఆర్‌డీఎఫ్ ప్లాస్టిక్ మెటీరియల్‌ను సిమెంట్ ఫ్యాక్టరీలకు తరలించనున్నారు. వాటిని ఇటీవలే ఓ సిమెంట్ ఫ్యాక్టరీతో ఎప్పటికప్పుడు తీసుకుపోయేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ప్రస్తుతం రెండు యంత్రాలతోనే బయోమైనింగ్ ప్రక్రియ కొనసాగుతుం డగా మరో రెండు యంత్రాలతో పనులు చేసుకోవాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలో మరో రెండు యంత్రాలు కూడా నిజామాబాద్ నగరపాలక సంస్థకు రానున్నట్లు సమాచారం. మరో రెండు యంత్రాలు వస్తే చెత్తను మరింత తొందరగా శుద్ధి చేయవచ్చు.

ఎరువుల తయారీ అమ్మకం

బయోమైనింగ్ యంత్రాల ద్వారా వేరుచేసిన చెత్తను ఎరువుగా మార్చి నగరపాలక సంస్థ ఆదాయాన్ని సమకూర్చుకుంటుంది. నగర పాలక సంస్థ అధికారులు సేంద్రీయ ఎరువుగా మార్చి చిన్నపాటి సం చుల్లో నింపి కిలోల చొప్పున అమ్మనున్నారు. నగరంలోని మున్సిపల్ కా ర్యాలయం ఎదుట సంచుల్లో అమ్ముతున్నారు. దీనిద్వారా నగరపాలక సంస్థ కొంతమొత్తంలో ఆదాయాన్ని సమకూర్చుకుంటుంది. ఈ ఎరువు ను పూల మొక్కలు, తదితర మొక్కల పెంపకంలో వాడుతున్నారు. 5 కేజీలకు 100 రూపాయల చొప్పున నగరపాలకసంస్థ అధికారులు విక్రయిస్తున్నారు.

ప్రైవేట్ భాగస్వామ్యంతో బయో మైనింగ్

నగరపాలక సంస్థ తడి, పొడి చెత్తను వేరు చేసేందుకు ప్రైవేట్ భాగస్వామ్యంతో బయోమైనింగ్ యంత్రాలు తీసుకువచ్చి చెత్తను ఏరి వేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన చెత్తను శుద్ధి చేసి డంపింగ్ యార్డును పరిశుభ్రంగా, పచ్చదనంగా తీర్చిదిద్దేందుకు ఎంఎస్ క్యూబ్ బయో ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు ప్రాజెక్టును అప్పగించారు. వీరి ఆధ్వర్యంలోనే బయోమైనింగ్ ప్రక్రియ కొనసాగుతుంది. రోజూవారీగా ఎంత చెత్తను శుద్ధిచేయాలనే నిబంధనతో రోజూవారీగా బయోమైనింగ్ ప్రక్రియ కొనసాగుతుంది. బయోమైనింగ్ ప్రక్రియ ద్వారా లోకల్‌గా ఉన్న యువతకు సైతం ఉపాధి దొరుకుతుంది. దీంతో సుమారు పదుల సంఖ్యలో యువకులు రోజువారి కూలీ పనులు చేస్తున్నారు.

ఎరువుగా మార్చి అమ్ముతున్నాం

● ప్రభుదాస్, డంపింగ్ యార్డు ఇన్‌చార్జి



డంపింగ్‌యార్డులో తడి, పొడి చెత్తను యంత్రాలతో వేరుచేసి శుద్ధిచేసిన వాటిని ఎరువుగా మారుస్తున్నాం. ఎరువును చిన్నపాటి సంచుల్లో నింపి విక్రయిస్తున్నాం. 5 కేజీల బస్తాకు వంద రూపాయల చొప్పున విక్రయించడంతో సంస్థకు కొంత మేర ఆదాయం వస్తుంది. ప్రస్తుతం ఉదయం నుంచి సాయంత్రం వరకు పనులు నడుస్తున్నాయి. త్వరలో రాత్రి వేళల్లో కూడా పనులు కొనసాగేలా చూస్తాం.

జాతీయ హాకీ క్రీడా పోటీలకు తూంపల్లి విద్యార్థి ఎంపిక

సిరికొండ మార్చి 2 (ఆంధ్రజ్యోతి): జాతీయ సీనియర్ హాకీ క్రీడల పోటీలకు సిరికొండ మండలం తూంపల్లి హైస్కూల్ విద్యార్థి మాలవత్ మమత ఎంపికయ్యారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు నగేష్ తెలిపారు. సికింద్రాబాద్‌లోని జింఖాన గ్రౌండ్‌లో ఫిబ్రవరి 16న జరిగిన జాతీయ సెలెక్షన్ పోటీలలో తూం పల్లి హై స్కూల్‌కు చెందిన మాలవత్ మమత క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించినందున జాతీయ క్రీడల పోటీలలో పాల్గొనే రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారని నగేష్ తెలిపారు. జాతీయ హాకీ క్రీడల పోటీలు హర్యాన రాష్ట్రంలో ఈ నెల 2 నుంచి 10 వరకు జరుగుతున్న క్రీడల పోటీలలో మమత పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. మమత ఎంపిక కావడం పట్ల జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షులు విశాఖ గంగారెడ్డి తూంపల్లి గ్రామ పెద్దలు అభినందించారు. మమత మరెన్నో జాతీయ క్రీడల్లో పల్గొని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.



మాలవత్ మమత



మిట్టపల్లిలో శివ లింగాల కోసం చెరువులో వెతుకుతున్న గొల్లకుర్మలు

మిట్టపల్లిలో ఘనంగా బీరప్ప ఉత్సవాలు

● నేడు బీరప్ప కామరతి కల్యాణం
● హాజరుకానున్న ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి

డిచ్‌పల్లి, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మిట్టపల్లిలో 12 సంవత్సరాల తర్వాత అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్న ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. గ్రామానికి చెందిన గొల్లకుర్మలు గత అర్ధ రాత్రి గ్రామ పెద్ద చెరువులో దాచిన శివలింగాలను శివసత్తులు కేరింతలు వేస్తూ నీటిలో గాలించారు. 3గంటల తర్వాత లభించిన లింగాలతో బీరప్ప ఆలయం చేరుకొని ప్రతీ యేటా గొల్ల కుర్మలకు పాడి పశుసంపద లబ్ధి చేకూర్చాలని పూజలు నిర్వహించారు. శివశక్తి పూనకాలతో గ్రామంలో పండుగ వాతవరణం నెలకొంది. నేడు ఆలయ ప్రాంగణంలో బీరప్ప కామరతిల కల్యాణోత్సవ కార్యక్రమం జరగనుంది. ఈ వేడుకలకు రూరల్ ఎమ్మెల్యే డా.భూపతి రెడ్డి హాజరవుతున్నారని గ్రామ కుర్మ గొల్ల సంఘం ప్రతినిధి పెద్ద మల్లయ్య కుర్మ ఒక ప్రకటనలో తెలిపారు. కల్యాణం సందర్భంగా గ్రామంలో బోనాల ఊరేగింపు నిర్వహన ఉంటుందని తెలిపారు.



శివ సత్తులు వేస్తున్న పూజారులు



ఉత్సవాల్లో లింగాలను ఊరేగిస్తున్న గొల్లకుర్మలు

మురుగు కుంపటిగా టీటీడీసీ

● పన్నులు వసూళ్లు సరే మురుగు కాల్వల నిర్మాణం ఏదీ? ● పలు కాలనీలలో రోడ్లపై పారుతున్న మురుగు
● కాల్వల నిర్మాణం లేక రోడ్డుపై పారుతున్న మురుగు ● పట్టించుకోని ఘన్‌పూర్ పంచాయతీ అధికారులు

డిచ్‌పల్లి, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): ఘన్‌పూర్ గ్రామ పరిధిలోని టీటీడీసీ చుట్టుపక్కల కాలనీలపై గ్రామ పంచాయతీ అధికారులు చిన్నచూపు చూస్తున్నారని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు లేక స్థానికులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. పన్నులు ముక్కు పిండి వసూళ్లు చేస్తున్న అధికారులు కనీసం కాలనీలో మురుగు కాల్వలు నిర్మాణం చేయడం లేదని రోడ్డుపై అడ్డంగా మురుగు ప్రవహిస్తుందని దీంతో వాహనదారులకు కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొంటున్నారు. కాలనీ రోజురోజుకు విస్తరిస్తుంది. చుట్టూ పక్కల నుంచి చాలా గ్రామాల వాళ్లు ఇక్కడే స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు దీంతో నూతన భవనాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఘన్‌పూర్ గ్రామానికి శివారులో దూరంగా ఉండటం, ఇక్కడే స్థానికేతరులు అధికంగా ఉండటంతో గ్రామ పంచాయతీ అధికారులు చిన్నచూపు చూస్తూ అభివృద్ధిని విస్మరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. నిరుద్యోగులకు ఉచిత శిక్షణలు ఇచ్చే ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధి కార్యాలయం, మరియు టీటీడీసీ కార్యాలయాలు ఉన్న, ఇక్కడికి తరుచూ ఉన్నతాధికారులు వస్తంటారు. అయిన పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. నూతన భవంతులతో సిటీలాగా ఉన్న కాలనీలో మౌలిక సదు పాయాలు లేక దుర్గంధం వెదజల్లుతుంది. సీసీ రోడ్లు లేక వర్షకాలంలో రో డ్లన్నీ బురదమయంగా మారి ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ స్తంభాలు దూరం దూరం ఉండటంతో తరుచు విద్యుత్ సమస్యలు అదే విధం గా కనీసం తాగునీటి సాదుపాయం గ్రామ పంచాయతీ అధికారులు కల్పిం చలేదు. ఇక్కడ కుళాయి ఏర్పాటు దేవుడెరుగు కనీసం మంచినీళ్లు అందిం చడానికి ఒక్క బోరు కూడా కనబడకపోవడం గమానార్హం. ఇప్పటికైనా జిల్లా, మండల ఉన్నతాధికారులు స్పందించి తమ కాలనీల్లో మౌలిక సదు పాయాలు కల్పించాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.



టీటీడీసీ ఎదుట రోడ్డుపై పారుతున్న మురుగు నీరు



మురుగు కాల్వలు లేక రోడ్డుపై పారుతున్న మురికి నీరు



ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధి సంస్థ కార్యాలయం ఎదుట మురుగు నీరు



పశువులకు చికిత్స నిర్వహిస్తున్న వైద్యులు



సంచార వాహనంతో పశువైద్య సిబ్బంది

మూగజీవాలకు అందుబాటులో 1962 సేవలు

● జీవాల రక్షణకు చర్యలు ● వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతున్న రైతులు

దోమకొండ, మార్చి 2(ఆంధ్రజ్యోతి): మనుషులకు అనారోగ్యం వస్తే అత్యవసర సమయంలో 108 వాహనం అందుబాటులోకి వచ్చి ఆపదలో ఉన్నవారిని రక్షిస్తుంది. అదే కోవలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూగజీవాలకు అందుబాటులో ఉండేలా 1962 సంచార పశు సంవర్ధక శాఖ వాహనంతో పాటు వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు. రైతులు, గొర్రెలు, మేకల పెంపకం దారులు, పశువులకు ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే వెంటనే 1962కి కాల్ చేయడంతో 30 నిమిషాల వ్యవధిలోపే వైద్యులు సాయి కుమార్, పరవీర్ పావని, హెల్పర్ మహ్మద్, డ్రైవర్ అహ్మద్‌లు అక్కడికి చేరుకుని పశువులకు చికిత్స అందిస్తున్నారు. డివిజన్ పరిధిలోని ఆయా మండలాల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి వెంట వెంటనే పరిష్కరిస్తూ మూగజీవాలను కాపాడుతున్నారు. వైద్య సిబ్బంది తెల్లవారు జాము వరకు గ్రామాలకు చేరుకుంటున్నారు. మండల కేంద్రాల్లో గల పశువుల ఆసుపత్రికి పశువులను తీసుకెళ్లాలంటే రైతులకు చాలా ఇబ్బందులు కలిగేవి. కాల్ చేయగానే పశువులకు అందుబాటులో ఉంటూ చికిత్స అందిస్తూ రైతులకు ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నారు. రైతుల మన్ననలు పొందడంతో పాటు వైద్య సిబ్బందికి దోమకొండ, బీబీపేట మండలాల పశువుల రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

చికిత్స అందిస్తున్నాం

● సాయి కుమార్, పశువైద్యాధికారి

కామారెడ్డి డివిజన్ పరిధిలో నుంచి రైతులు 1962 పశు సంవర్ధక శాఖకి కాల్ చేసి సమస్యను తెలుపగానే తక్కువ సమయంలోనే సిబ్బందితో వెళ్లి చికిత్స అందిస్తున్నాం. చికిత్స అనంతరం పశువుకు అవసరమైన మందులను అందజేస్తున్నాం.

పదిహేను రోజులైనా పట్టించుకోరా

● తాగునీటి కోసం తండావాసుల నిరసన ● పట్టించుకోని పంచాయతీ సిబ్బంది



ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

ఇందల్వాయి, మార్చి 2 (ఆంధ్రజ్యోతి):వేసవి కాలంలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు పదే పదే చెబుతున్నా అవేవి పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదు. గత పదిహేను రోజులుగా తాగునీరు లేక అవస్థలు పడుతున్నా పంచాయతీ సిబ్బంది తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మండలంలోని మేగ్యానాయక్ తండాలో దేవికాలనీకి చెందిన మహిళలు ఆదివారం ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. గత పదిహేను రోజులుగా కాలనీలో తాగునీటి మోటారు చెడిపోయింది. కాలనీలో తాగునీరు రాకపోవడంతో పంచాయతీ సిబ్బందికి తెలిపారు. పలుసార్లు పంచాయతీ సిబ్బందికి తెలిపినా అధికారులు పట్టించుకోకపోవడంతో కాలనీవాసులు తాగునీటి కోసం అవస్థలు పడుతున్నారు. బోరు మోటారు రిపేర్ చేయకపోవడానికి గల కారణాలు ఏంటని పంచాయతీ సిబ్బందిని ప్రశ్నిస్తున్నారు. ఎండలు విపరీతంగా ఉన్న నేపథ్యంలో ఏ నీళ్ల తాగాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా పంచా యతీ సిబ్బంది స్పందించి వెంటనే దేవికాలనీ వాసులకు తాగునీటి వసతిని కల్పించాలని లేనియెడల జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

నల్లచట్టాలను రద్దు చేయాలి



మాట్లాడుతున్న రైతుసంఘం నాయకులు

నిజామాబాద్ అర్బన్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి):కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన మూడు నల్లచట్టాలను రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, ఆహ్వాన కమిటీ కోశాధికారి కంజర భూమయ్య డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వామినాథన్ సిఫారసు ప్రకారం రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన పసుపు బోర్డుకు నిధులు కేటాయించాలన్నారు. రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నల్లచట్టాలను తక్షణమే రద్దు చేయాలన్నారు. మార్చి 25, 26, 27 తేదీల్లో నిజామాబాద్‌లోని బీఎల్ఎన్ గార్డెన్‌లో నిర్వహించే రైతు సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మొదటి రోజు ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందన్నారు. 26, 27 తేదీల్లో రాష్ట్ర మహాసభలు ఉంటాయని వీటిని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు సుధాకర్, కార్యదర్శు ముత్యాలు, రంజిత్‌తో పాటు ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్‌లు పాల్గొన్నారు.

బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజీనామా

బోధన్‌రూరల్,మార్చి2(ఆంధ్రజ్యోతి): బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకు సంధ్య దామోదర్ తమ పదవికి రాజీనామా చేశారు. ఇటీవలే ప్రభుత్వ ఉద్యోగం రావడంతో చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకు సంధ్య దాముకు ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం వచ్చింది. దీంతో ఆమె పదవికి రాజీనామా చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుని ఉమ్మడి జిల్లాలో 140 మందిని ప్రభుత్వ ఉపాధ్యాయులుగా నియమించింది. అందులో ఏఎంసీ చైర్మన్ సంధ్యదాము ఒకరు. గత నెల 15వ తేదిన ఆమెకు పోస్టింగ్ ఉత్తర్వులు వచ్చాయి. కామారెడ్డి జిల్లా డోంగ్లీ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఆమెకు పోస్టింగ్ వచ్చింది. ఇటీవల పదవీకాలం ముగిసిన బోధన్ మున్సిపల్ పాలకవర్గంలో కౌన్సిలర్‌గా ఐదేళ్లపాటు కొనసాగారు. అంతకు ముందు రెండు పర్యాయాలు ఆమె భర్త దామోదర్ కౌన్సిలర్‌గా కొనసాగారు.

పట్టుదలతో చదివితే విజయాలు సాధించవచ్చు

బోధన్‌రూరల్,మార్చి2(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు కృషి, పట్టుదలతో చదివితే విజయాలు సాధించవచ్చని బోధన్ మండల విద్యాశాఖ అధికారి నాగయ్య అన్నారు. ఆదివారం బోధన్ పట్టణంలోని ఇందూర్ మోడల్ హైస్కూల్‌లో వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు విద్యార్థులు సాంకేతికత, అన్ని రంగాలలో రాణించాలన్నారు. అనంతరం లయన్స్ బసవేశ్వర్ రావు మాట్లాడుతూ అంకిత భావంతో చదివితే తాము అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చన్నారు.విద్యార్థుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్న ఇందూర్ యాజమాన్యం కొడాలి కిషోర్ కుమార్‌ను అభినందించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిషోర్ కుమార్, లయన్స్ హాస్పటల్ చైర్మన్ నర్సింహ రెడ్డి, సివిల్ సర్జన్ డాక్టర్ భూమారెడ్డి, బోధన్ స్కూల్ మేనేజ్‌మెంట్, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు వై.శ్రీనివాస్ రావు, ట్రస్మా బోధన్ అధ్యక్షులు హరికృష్ణ, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కొడాలి కిషోర్, ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయప్రకాష్, ట్రస్మా బోధన్ డివిజన్ అధ్యక్షుడు ఎం.రాజు, బోధన్ స్కూల్ టౌన్ సెక్రెటరీ సురేష్, ట్రస్మా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ సురేష్, స్కూల్స్ కాలేజీల డైరెక్టర్, లయన్స్ కంటి ప్రముఖులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కేఎస్.రామారావు, స్వాతిలతో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇసుకకు అనుమతులు ఇవ్వాలని వినతి



భీమ్‌గల్‌లో వినతిపత్రం అందజేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

భీమ్‌గల్, మార్చి2(ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణాలకు అవసరమయ్యే ఇసుకకు అనుమతులు ఇవ్వాలని కోరుతూ భవన నిర్మాణ కార్మికులు ఆది వారం సర్వసమాజ్ కమిటీ అధ్యక్షుడు నీలం రవికి వినతిపత్రం అందజేశారు. ఇసుక దొరకాకపోవడంతో నిర్మాణాలు మధ్యలోనే నిలిచిపోయాయని, దీంతో నిర్మాణ రంగంపై ఆధారపడి పని చేస్తున్న కూలీలు ఉపాధి లేక, ఇంటి యాజమానులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఇసుకకు రెవెన్యూ అధికారులు అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండారెడ్డి, కృష్ణారెడ్డి, ప్రకాష్, శ్రీనివాస్, మహేష్, కాకర్ల శీను, తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సహాయం

సిరికొండ మార్చి 2 (ఆంధ్రజ్యోతి): వెన్ను పూసనొప్పితో బాధపడుతున్న సిరికొండ గ్రామానికి చెందిన ప్రభాకర్‌కు దువ్వూరి నర్సారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పదివేల ఆర్థిక సహాయాన్ని డీఎల్ఎన్ రెడ్డి,సంజీవ్‌రెడ్డి,గంగారెడ్డి పదివేల ఆర్థిక సహాయాన్ని పంపించారని సంతోష్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ప్రభాకర్ ఇంటికి వచ్చి పదివేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన వెంట భాస్కర్‌రెడ్డి,బాలసాయిలు,విజయ్, ఆకు రాజన్న పాల్గొన్నారు.

రైతులు అధైర్యపడొద్దు.. ప్రతీ ఎకరాకు సాగునీరు అందిస్తాం

● బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



రెంజల్‌లో రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

రెంజల్,మార్చి2(ఆంధ్రజ్యోతి): రైతులు అధైర్యపడకుండా పంట సాగు చేసుకోవాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆదివారం రెంజల్ మండల కేంద్రంతో పాటు తాడ్‌బిలోలి, బోర్గాం, సాటాపూర్ గ్రామాలలో రైతులతో సాగునీటిపై చర్చించారు. రైతులు ఒకే రకమైన పంటలు వేయకుండా పంట మార్పిడి చేసుకున్నట్లయితే భూమి సారవంతమైన అధిక లాభాలు పొందుతారని అన్నారు. ప్రతీసారి ఒకే క్రాప్ వేయడం వల్ల భూమి సారాన్ని కోల్పోతుందని, పంట మార్పిడి చేయడం వల్ల భూమి సారాన్ని కోల్పోకుండా ఉంటుందని అన్నారు. వరిపంటతో పాటు ప్రత్యామ్నాయంగా చెరకు సాగు చేసినట్లయితే అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. నియోజకవర్గంలో ప్రతీ ఎకరాకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఆయన వెంట ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మొబిన్ ఖాన్, సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, బోధన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ నాగభూషణం రెడ్డి, సాయిరెడ్డి, సొసైటీ చైర్మన్ మొయినోద్దీన్, నితిన్, రవి, సాయిబాబా గౌడ్, సాయాగౌడ్, రమేష్ కుమార్, కుర్మె శ్రీను, సగ్గు వెంకటి, అసాని అనిల్, ఖుద్దుస్, యోగేష్, అంజాగౌడ్, సురేష్, సిద్ద సాయిలు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నవీపేట: రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు సాగునీటిని పొదుపుగా వాడుకోవాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నాడాపూర్, జన్నేపల్లి, నవీపేట, ఫకీరాబాద్ గ్రామాలలో అలీసాగర్ కాలువల ద్వారా కొనసాగుతున్న సాగునీటి పంపిణీని ఆయన పరిశీలించారు. వానాకాలం సీజన్‌లో ఎంత మేర వరి సాగు జరిగిందో యాసంగిలో సైతం సుమారు అంతే మొత్తంలో వరిపంట సాగు కొనసాగుతుందని అన్నారు. చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. చెరువులను కాలువ నీటితో నింపవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

● బాధితుడికి ఎల్‌వోసీ అందజేత

రెంజల్: మండలంలోని తాడ్‌బిలోలి గ్రామానికి చెందిన సూరకత్తుల కిరణ్ అనే యువకుడు అనారోగ్యంతో బాధపడుతుండడంతో సరైన చికిత్స అందించడం కొరకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి 2.50లక్షల ఎల్‌వోసీ చెక్కును ఆదివారం అందజేశారు. నిరంతరం ప్రజల కోసం కృషి చేసే నాయకుడు సుదర్శన్ రెడ్డి అని మాజీ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి అన్నారు. ఆదపలో ఉన్న వారికి నేనున్నంటూ భరోసా కల్పించే నాయకుడు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్‌వోసీ కాపిని బాధితుడికి అందజేయడంతో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి సదా రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఖుద్దుస్, యోగి, సురేష్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, ఖార్జానా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం



ధర్పల్లి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి



రావుట్లలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

ధర్పల్లి, మార్చి 2 (ఆంధ్రజ్యోతి):మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో సీతారామాంజనేయ లక్ష్మణ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగాయి. ఆదివారం సీతారాముల కల్యాణోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ ఉత్సవాలు ముగిసాయి. నూతనంగా నిర్మించిన ఈ ఆలయానికి దేవాదాయ శాఖ నుంచి రూ.40లక్షలు మంజూరు అయ్యాయి. రూ.10లక్షలు గ్రామస్తులు అందజేశారు. రూ.50లక్షల మేర చందాలను పోగు చేసి కోటి రూపాయల వ్యయంతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి కల్యాణోత్సవానికి హాజరయ్యారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్నబాల్‌రాజ్, గాదారి మనోహర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ మల్లికార్జున్, మిట్టపల్లి గంగారెడ్డి, చెలిమెల నర్సయ్య, చెలిమెల శ్రీనివాస్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ధర్పల్లి మాజీ ఎంపీపీ సుమనారవిరెడ్డి దంపతులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

● గల్ఫ్ కార్మికులను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

సిరికొండ: బతుకు దెరువు కోసం గల్ఫ్ దేశాలు వెళ్లి మృత్యువాత పడ్డ కార్మికులను ఆదుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్అడ్వయిజరి కమిటీని ఏర్పాటు చేస్తుందని నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి తెలిపారు. సిరికొండ మండలం రావుట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో డాక్టర్ భూపతిరెడ్డి మాట్లాడుతూ బతుకు దెరువు కోసం మధ్య తూర్పు దేశాలైనదుబాయి, బహ్రైన్, కువైట్,ఖతర్,సౌదీఅరేబియా లాంటి దేశాలకు వెళ్లి చనిపోతున్న, నష్టపోతున్న కార్మికులను ఆదుకోవడానికి అడ్వయిజరీ కమిటీతో పాటు చనిపోయినకార్మికుల కుటుంబాలను ఆదుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని చెప్పారు.తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి కరీంనగర్,వరంగల్,మెదక్,అదిలాబాద్ జిల్లాలోకు చెందిన సుమారు 15లక్షల మందికి పైగా కార్మికులకు పైగా ఉన్నారని అన్నారు.అరబ్ దేశాలు వెళ్లి మృత్యువాత పడుతున్న కార్మికులను ఆదుకోవడానికి 2024 అక్టోబర్ 7 జీ.ఓ.నెం.216ను రాష్ట్ర ప్రభుత్వం జారి చేసిందని ఎమ్మెల్యే చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి చనిపోయిన కార్మికులకు ఒక్కోక్కరికి ఐదు లక్షల చొప్పున అందేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో 113 మంది చనిపోగా,నిజామాబాద్ రూరల్ నియోజక వర్గంలో 12 మంది కార్మికులు చనిపోగా వారికి ఐదు లక్షలు చెల్లించడానికి మంజూరు పత్రాలను జారి చేయడం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు. గల్ఫ్ కార్మికుల కుటుంబాల పిల్లలను ప్రభుత్వం విద్యా సంస్థల్లో ఉచిత విద్యా బోధన చేయించడానికి అడ్మిషన్‌లు ఇప్పించడం, వారి కుటుంబాలకు రుణసహాయాన్ని అందించడం , జైలు కెళ్లిన వారి పరిస్థితని పూర్తిగా అధ్యాయనం చేసి ఆదుకోవడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చేయి చూపడాన్ని డాక్టర్ భూపతిరెడ్డి తీవ్రంగా తప్పు బట్టారు.తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్రంలో మంత్రు లుండి ఏమి లాభం లేదని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాలుగు అంశాలపై ప్రతిపాదనలు అందజేసిన ఉలుకు పలుకు లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన కిషన్‌రెడ్డి, బండి సంజయ్ తెలంగాణ రాష్ట్రానికి మేలు చేసే మెట్రో,ఆర్ఆర్ఆర్, మూషీ ప్రక్షాళణకు నిధులు మంజూరు చేయించాలని డాక్టర్ భూపతిరెడ్డి డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిరికొండ పీఏసీఎస్ అధ్యక్షుడు గంగాధర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాకారం రవి, జిల్లా కార్యదర్శులు ఎర్రన్న, వెల్మ భాస్కర్‌రెడ్డి, రాములు, చందర్ మాలవత్ చందర్ నాయక్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

స్వయం సేవకులు ధైర్యంగా ముందుకు సాగాలి



శారీరకోత్సవం చేస్తున్న ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు

నిజామాబాద్ కల్చరల్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి):పరిస్థితులు ఎంత పెద్దవైనా సమస్యలను అధిగమించడానికి ఆత్మవిశ్వాసంతో ధైర్యంతో ముందుకు సాగడమే స్వయం సేవకులు నిత్య జీవితంలో నేర్చుకోవాలని విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ కృష్ణశాస్త్రి విజయ్ భాస్కర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పద్మశాలి పాఠశాలలో పరుశురాం ప్రభాత్‌శాఖ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శాఖ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య వక్తగా హాజరై మాట్లాడుతూ స్వయం సేవకులు సేవా దృక్పధంతోనే ముందుకు సాగుతున్నారని సమస్త హిందూ సమాజానికి పునాది శాఖ అని అన్నారు. శాఖ ద్వారా హిందూ సమాజం ఈ రోజు చైతన్యవంతమైందని ఒక వ్యక్తి ఎలాగైతే అభివృద్ధి చెందుతున్నాడో అలాగే శాఖ రోజురోజుకి తన సేవా కార్యక్రమాలతో మహా వృక్షంగా రూపుదిద్దుకుంటుందని అన్నారు. నేటి పరిస్థితులలో శాఖ ద్వారా హిందూ సమాజాన్ని జాగృతం చేస్తూ శాఖ నిర్వహించే శారీరకోత్సవంలో పాల్గొనాలని అన్నారు. ఆటపాటల ద్వారా వ్యక్తిలో క్రమశిక్షణ దేశభక్తి పెంపొందించడమే సంఘ శాఖ యొక్క ప్రధాన ఉద్దేశమని అన్నారు. సంఘ శాఖ కార్యకర్తల వికాసానికి తోడ్పాటును అందిస్తుందని శాఖ ద్వారా స్వయం సేవకులు ఆత్మవిశ్వాసం ధైర్యంతో జట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. శాఖ ఆధ్వర్యంలో స్వయం సేవకులు శిక్షణ పొందిన విన్యాసాలతో ఆకట్టుకున్నారు. అంతకుముందు పలు వీధులగుండా స్వయం సేవకులు పదసంచాలనం చేశారు. ఈ కార్యక్రమంలో అరుగుల సత్యం, సుమిత్, వెంకటేశ్, భద్రయ్య, భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే గేటుని ఢీకొన్న ఆటో



ఆటో ఢీకొనడంతో డిచ్‌పల్లి-ఘన్‌పూర్ గేటు విరిగిన దృశ్యం

డిచ్‌పల్లి, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఘన్‌పూర్ రైల్వే గేటు ను ఆదివారం మధ్యాహ్నం గుర్తు తెలియని వాహనం బలంగా ఢీకొనడంతో గేటు మూడు ముక్కలు అయింది. రైల్వే గేటు ఢీకొన్న ఆటో అతి వేగంతో పరార్ అయ్యారు. సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని ఆటో కోసం చుట్టూ పక్కల గాలించారు. అరగంట కు ఒకసారి రైలు వస్తుండటం, గేటు విరిగి పోవడంతో తాత్కాలిక గేటును ఉపయోగించి రైళ్ల రాకపోకాలను కొనసాగించారు. ఆదివారం సాయంత్రం వరకు గేటు పునరుద్ధరన జరగపోవడంతో వాహన చోదకులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. ఎలక్ట్రికల్ రైల్వే గేటును అతివేగంతో ఆటో ఢీకొనడంతో రైల్వే సిబ్బంది ఇబ్బంది పడ్డారు. రైల్వే సిబ్బంది గేటు వేసే సమయంలో వాహనాలు వస్తున్నాయో లేదో చూడకుండా వేగంగా వేయడంతో ఇలాంటి సంఘటను తరుచు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. రోడ్డుపై వాహనాలు వస్తున్నాయో లేదో చూసుకొని గేటు వేయాలని, రైల్వే సిబ్బంది అత్యుత్సాహంతో చేసే పనుల వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయనిస్థానికులు పేర్కొంటున్నారు. ఇక ముందు ఇలాంటి సంఘటనలు జర గకుండా రైల్వే అధికారులు తగు చర్యలు తీసు కోవాలని స్థానికులు కోరుతున్నారు.



నిలిచిన వాహనాలు

'దొంతులర్ర' కవితా సంపుటి ఆవిష్కరణ



పుస్తకం ఆవిష్కరిస్తున్న దృశ్యం

నిజామాబాద్ కల్చరల్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి):జిల్లాకు చెందిన ప్రముఖ రచయిత డాక్టర్ శారదా హన్మాండ్లు రచించిన 'దొంతులర్ర' కవితా సంపుటిని ఆవిష్కరించారు. ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తెలంగాణ భాషా సాంస్కృతి శాఖ అక్షరయాన్ సితాస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సదస్సులో జానపద సాహిత్య పరిషత్ అధ్యక్షులు డాక్టర్ వసుందరారెడ్డి, అభిజ్ఞ భారత్ ఆర్గనైజేషన్ ఫౌండర్ శ్రీదేవి స్వాతి శ్రీపాద, ప్రముఖ కవినాశేశ్వర శంకర్, వేణు నక్షత్రం, శ్రీలక్ష్మి, సినీ దర్శకుడు రచయిత వెంకటస్వామిలు ముఖ్య అతిథులుగా హాజరై దొంతులర్ర కవితా సంపుటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలం గాణ సంస్కృతి చిహ్నం దొంతులర్ర అని తెలంగాణ భాషా ప్రతీకలకు పట్టం కట్టాయని అన్నారు. తెలంగాణ లోని అనేక విషయాలు ఈ పుస్తకంలో రచయిత పొందుపర్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వైక, హరిప్రియ, వసంతలక్ష్మణ్, అన్నందాస్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సబ్ జూనియర్ బేస్ బాల్ పోటీలలో జిల్లా బాలికలు, బాలుర జట్టు



ట్రోఫీని అందుకుంటున్న బాలికలు, బాలుర జట్లు

డిచ్‌పల్లి, మార్చి 2 (ఆంధ్రజ్యోతి):జనవరి 28 నుంచి ఫిబ్రవరి 2 వరకు కేజీ టూ పీజీ గ్రౌండ్ గజ్వేల్ సిద్దిపేట జిల్లాలో జరిగిన 5వ రాష్ట్ర సబ్ జూనియర్ బేస్‌బాల్ పోటీలలో ఫైనల్ మ్యాచ్‌లో జిల్లా బాలికల జట్టు నల్గొండ జిల్లా జట్లపై 10-0 పరుగులతో విజయం సాధించింది. బాలుర జట్టు తృతీయ స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో జగిత్యాల జట్టుపై 7-2 పరుగులతో విజయం సాధించి తృతీయ స్థానం నిలిచినట్లు జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్.మధుసూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్ తెలిపారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బేస్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్వేత, కోశాధికారి డాక్టర్ కృష్ణ చేతుల మీదుగా విజేతలకు ట్రోఫీని అందజేశారు. కోచ్ మేనేజర్లుగా నరేష్, అనికేత్, సంతోష్, సాయికుమార్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి మల్లేష్‌గౌడ్, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగామోహన్, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ రాజ్‌కుమార్, సంగీత్‌రావు, నవీన్, సుజాత, సురేష్, జోష్న, కోచ్ మౌనికలు పాల్గొన్నారు.

జాతీయస్థాయి వేదిక్ మ్యాథ్స్ వెల్కటూర్ విద్యార్థులు

మెండోర, మార్చి2(ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి వేదిక్ మ్యథ్స్ వెల్కటూర్ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థి మణిదీప్ ప్రథమ స్థానంలో నిలిచి ప్రోత్సహ బహుమతి అందుకున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ అజ్మత్‌పాషా తెలిపారు. ఈ సందర్భంగా జనవరి నెలలో విశ్వం ఎడ్యుకేట్ నిర్వహించిన రాష్ట్రస్థాయి వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో మణిదీప్ ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికయ్యాడని ఆదివారం హైదరాబాద్‌లో జాతీయ స్థాయి వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి రూ.ఐదు వేల ప్రోత్సహ బహుమతులు అందుకోవడం జరిగిందని తెలిపారు. మణిదీప్ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి ప్రిన్సిపాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జాతీయస్థాయిలో మణిదీప్ ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు సంబరాలు జరుపుకున్నారు.

ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వేణురాజ్

నిజామాబాద్ అర్బన్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి):ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జిల్లాకు చెందిన వరదభట్టు వేణురాజ్ నియమితులయ్యారు. వేణురాజ్ ప్రస్తుతం ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కమిటీ నియామకంలో భాగంగా వేణురాజ్‌ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ జాతీయ కార్యదర్శి ప్రతీక్ సింగ్ ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర వైస్ ప్రసిడెంట్, ఏడుగురు ప్రధాన కార్యదర్శులు, పది మంది రాష్ట్ర కార్యదర్శులు, ఇద్దరు జాయింట్ సెక్రెటరీలను నియమించారు. ఈ మేరకు జిల్లాకు చెందిన వేణురాజ్‌ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఏడేళ్లుగా జిల్లా అధ్యక్షుడిగా అనేక విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై పోరాడటమే కాకుండా రాష్ట్రస్థాయిలో విద్యార్థి నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర ఇన్‌చార్జి మహ్మద్ పహద్, రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామి, జిల్లా కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

చికెన్ ధరలు

రకం	: లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	: రూ.150	రూ.220	రూ. 240
వెన్‌కాబ్(కిలో)	: రూ.160	రూ.230	రూ. 250

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.88000	రూ.81200	రూ.990

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : చావా (హిందీ) (10.15)
: శబ్దం (1.35)
: సంక్రాంతికి వస్తున్నాం (4.40)
: అగాథియా (7.50)
: రిటర్న్ ఆఫ్ ది డ్రాగెన్ (తెలుగు) (10.40)

స్క్రీన్-2 : శబ్దం (10.05)
: చావా (హిందీ) (1.10, 7.35, 10.55)
: మజాకా (4.30)

స్క్రీన్-3 : రిటర్న్ ఆఫ్ ది డ్రాగెన్ (తెలుగు) (10.10)
: మజాకా (1.20)
: గ్యాంగ్స్ ఆఫ్ వసేపూర్ (హిందీ) (4.25)
: శబ్దం (7.40, 10.45)

స్క్రీన్-4 : నేనేక్కడున్నా (10.45)
: గార్డ్ (1.25)
: చావా (హిందీ) (4.00)
: రిటర్న్ ఆఫ్ ది డ్రాగెన్ (తెలుగు) (7.20)
: మజాకా (10.30)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : చావా (హిందీ) (11.00, 1.40, 4.40, 7.30, 10.20)

స్క్రీన్-2 : గార్డ్ (11.00)
: మజాకా (1.30, 7.35, 10.30)
: రిటర్న్ ఆఫ్ ది డ్రాగెన్ (4.40)

స్క్రీన్-3 : రిటర్న్ ఆఫ్ ది డ్రాగెన్ (1.40, 7.30)
: శబ్దం (4.40, 10.20)

దేవి : మజాకా (11.15, 2.15, 6.15, 9.15)

నటరాజ్ : చావా (హిందీ) (11.00, 2.00, 6.00, 9.00)

విజయ్ : సంక్రాంతికి వస్తున్నాం (11.15, 2.15, 6.15, 9.15)

లలితామహాల్ : తండేల్ (11.30, 2.30, 6.30, 9.30)

- నిజామాబాద్ అర్బన్